# ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 69 | పేజీలు: 5 | వెల: రూ.3/- | శనివారం 21 జూన్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# చంద్రబాబుతో చర్చలకు సిద్ధం

**ఏపీ వల్లే బనకచర్ల వివాదం మొదలైంది: రేవంత్ రెడ్డి**

**గోదావరి-బనకచర్లఅంశంపై ఢిల్లీలో రేవంత్ రెడ్డి చిట్ చాట్**

**ఏపీ కేంద్రానికి పీఎఫ్ఆర్ ఇవ్వడం వల్లే వివాదం మొదలైందని వెల్లడి**



న్యూఢిల్లీ, జూన్ 20 (ప్రభాత ఉదయం)

గోదావరి - బనకచర్ల అంశం గురించి కూర్చొని మాట్లాడుకుంటే వివాదం ఉండదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఢిల్లీలో ఆయన చిట్ చాట్‌లో మీడియాతో మాట్లాడారు. గోదావరి - బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుతో చర్చలకు సిద్ధమని వెల్లడించారు. ఒక రోజు కాదు 4 రోజులైనా చర్చిద్దాం : కేంద్రానికి పీఎఫ్ఆర్ ఇవ్వడం వల్లే వివాదం మొదలైందని, పీఎఫ్ఆర్ ఇచ్చేముందే తెలంగాణతో చర్చించి ఉంటే వివాదం ఉండేది కాదని రేవంత్ రెడ్డి తెలిపారు. ఏపీ ప్రీ ఫీజిబులిటి రిపోర్ట్ (పీఎఫ్ఆర్) ఇచ్చిన వెంటనే కేంద్రం స్పందిస్తోందని, బనకచర్లపై కేంద్రం అన్ని రకాల చర్యలకు సిద్ధమైందని అన్నారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై చర్చిద్దామని, ఒక రోజు కాదు 4 రోజులైనా చర్చిద్దామని కోరారు. రాష్ట్రాల మధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయని, న్యాయ, సాంకేతిక అంశాలను పరిశీలిద్దామని, వివాదాల పరిష్కారంలో తనకు ఎలాంటి బేషజాలు లేవని చెప్పారు. ఇద్దరు వ్యక్తులు కాదని, రాష్ట్రాల మధ్య వ్యవహారమని అన్నారు. విభజన చట్టం ప్రకారం ప్రాజెక్టుల్లో మార్పులు చేస్తే చెప్పుకోవాలని, విభజన చట్టం ప్రకారం గతంలో ముఖ్యమంత్రుల స్థాయిలో చర్చలు జరిపామని, అనేక అంశాలను ముఖ్యమంత్రి స్థాయిలో చర్చించామని అన్నారు. కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడం మంచిది : తెలుగువారి మధ్య అనవసరమైన సమస్యలు ఉండొద్దని, పైన, కింద ఉన్న రాష్ట్రాలతో వివాదం కోరుకోవట్లేదని అన్నారు. కింది రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌కి హక్కులు ఉన్నా యంటున్నారని, అదే రకమైన హక్కులు తెలంగాణకు కూడా ఉంటాయని తెలిపారు. జూన్ ..మిగతా 2లో



ఆటవిక రాజ్యం నుంచి బీహార్‌ను

# బయటపడేశాం

**కాంగ్రెస్-ఆర్‌జేడీలకు అధికారం.. కుటుంబ రాజకీయాలే ముఖ్యం**

**ప్రధాని మోదీ విమర్శలు**

**బిహార్‌లో రూ.10,000 కోట్ల అభివృద్ధి పనులు**

**ప్రారంభించిన ప్రధాని మోదీ**

**కాంగ్రెస్-ఆర్‌జేడీ కూటమిపై విమర్శల వర్షం**

2

# ఘోర రోడ్డు ప్రమాదం



**ఒకే గ్రామానికి చెందిన 9 మంది యువకులు మృతి!**

**పశ్చిమ బెంగాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం**

**వివాహ వేడుకకు వెళ్లి వస్తున్న వారి కారును ఢీకొన్న ట్రక్కు**

2

60 యుద్ధ విమానాలతో ఇరాన్‌లో

# నిప్పుల వర్షం కురిపించిన ఇజ్రాయెల్

**ఇరాన్‌లోని పలు సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ భారీ వైమానిక దాడులు**

**అణు కార్యక్రమంతో సంబంధమున్న ఎస్పీఎన్‌డీ సంస్థ ప్రధాన లక్ష్యం**

**60కి పైగా యుద్ధ విమానాలతో క్షిపణి తయారీ కేంద్రాలపై బాంబుల వర్షం**

**టెహ్రాన్‌లోని ఎస్పీఎన్‌డీ ప్రధాన కార్యాలయం ధ్వంసం చేసినట్లు ఐడీఎఫ్ ప్రకటన**

**ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్‌లో 639 మంది మృతి చెందినట్లు సమాచారం**



2

# ఇంగ్లీష్‌తోనే 'సాధికారత'

**దాన్ని నేర్చుకోవడం 'సిగ్గు చేటు' కాదు**

**ప్రతి బిడ్డకు ఆంగ్లం నేర్పించాల్సిందే: రాహుల్ గాంధీ**

**అమిత్‌షా వ్యాఖ్యలకు రాహుల్ గాంధీ కౌంటర్**



న్యూఢిల్లీ, జూన్ 20 (ప్రభాత ఉదయం)

'ఇంగ్లీష్ మాట్లాడేవాళ్లు సిగ్గుపడే రోజు వస్తుంది' అని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేరుగా కౌంటర్ ఇచ్చారు. ఇంగ్లీష్ ద్వారా పేదలకు 'సాధికారత' కలుగుతుందని, అదేమీ 'సిగ్గు పడాల్సిన విషయం కాదు' అని అన్నారు. ఇంగ్లీష్‌ను ప్రతి బిడ్డకు నేర్పించాలని ..మిగతా 2లో

మరోమారు సిట్ కార్యాలయానికి

# ప్రభాకర్ రావు

**సుదీర్ఘంగా విచారించిన అధికారులు**

హైదరాబాద్, జూన్ 20 (ప్రభాత ఉదయం)

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును శుక్రవారం కూడా సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. జూబ్లీహిల్స్ పీఎస్‌లోని సిట్ కార్యాలయంలో 8 గంటలకు పైగా ప్రశ్నించారు. ఇప్పటికే ఈనెల 9, 11, 14, 19 తేదీల్లో విచారించిన సిట్ అధికారులు .. శుక్రవారం నిందితులు.. ..మిగతా 2లో



# గోపన్‌పల్లి భూ వివాదం కేసు

**సీఎం రేవంత్ పిటిషన్‌పై తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై 2016లో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసు**

**కేసు కొట్టివేయాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ పూర్తి**

**ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం**

**తీర్పును రిజర్వు చేస్తూ హైకోర్టు నిర్ణయం**

హైదరాబాద్, జూన్ 20 (ప్రభాత ఉదయం)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధించిన ఒక కీలక కేసులో తెలంగాణ హైకోర్టులో వాదనలు ముగిశాయి. 2016లో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఆయనపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును కొట్టివేయాలని కోరుతూ రేవంత్ రెడ్డి 2020లో దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయస్థానం సుదీర్ఘంగా విచారణ జరిపింది. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం ధర్మాసనం తీర్పును రిజర్వులో ఉంచింది.
రంగారెడ్డి జిల్లా గోపన్‌పల్లిలోని సర్వే నంబర్ 127లో ఉన్న 31 ఎకరాల భూమి హక్కుల విషయమై ఎస్సీ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ ..మిగతా 2లో

# కడియం శ్రీహరిది నల్లికుట్ల వ్యవహారం



**నా మంత్రి పదవి పోతుందని ప్రచారం చేస్తాడా**

**టిడిపిలో సాగించుకున్నట్లు ఇక్కడ సాగదు**

**నా ముందు కూర్చోవాలంటేనే నామోషీ ఫీల్**

**22న జరగాల్సిన భద్రకాళి అమ్మవారి బోనాలు వాయిదా**

**మీడియాతో చిట్‌చాట్‌లో మంత్రి కొండా సురేఖ విమర్శలు**

వరంగల్, జూన్ 20 (ప్రభాత ఉదయం)

నా మంత్రి పదవి పోతుందంటూ కడియం శ్రీహరి తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని మంత్రి కొండా సురేఖ మండిపడ్డారు. తన ముందు ..మిగతా 2లో

# పోలవరంతో భద్రాచలం మునక

**రాముడు తెలంగాణలో.. భూములు ఏపిలో**

**ఏపిలో కలిపిన ఐదూళ్లు వెంటనే వెనక్కి ఇచ్చేయాలి**

**తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత డిమాండ్**



2



# జూరాలకు కొనసాగుతున్న వరద

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 20(ప్రభాత ఉదయం)

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద నీటి ఉధృతి కొనసాగుతోంది. శుక్రవారం సాయంత్రం ఎగువ ప్రాంతం నుంచి జూరాలకు 84,000 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండడంతో ప్రాజెక్టు 10 గేట్లను ఎత్తి దిగువకు 58,722 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. గత రెండు రోజులుగా జూరాలకు వరద ప్రవాహం పెరుగుతుండటంతో ప్రాజెక్టు అధికారులు, జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమై జూరాల గేట్ల ద్వారా దిగువకు నీటిని వదులుతున్నారు. ఎగువ ప్రాంతంలోని ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాలతో పాటు భీమా నది వరద ఉధృతికి కృష్ణమ్మకు వరద పోటెత్తింది. శుక్రవారం సాయంత్రానికి జూరాల జలాశయంలో 317.520 మీటర్లు, 7.682 టీఎంసీల నీటిని నిల్వ ఉంచుకున్నారు. అదే విధంగా భీమా లిఫ్ట్-1కు 650, సమాంతర కాలువకు 300, కుడి కాలువకు 340 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అదేవిధంగా విద్యుత్ ఉత్పత్తికి 31,852 క్యూసెక్కులు నీటిని వినియోగిస్తున్నారు.

# పోలవరంతో భద్రాచలం మునక

**హైదరాబాద్, జూన్ 20 (ప్రభాత ఉదయం)**



పోలవరం నిర్మాణంతో భద్రాచలం పూర్తిగా మునిగిపోవడం ఖాయమని, అందుకే తాము పోలవరం ప్రాజెక్టు నిర్వహణ అంశాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే వ్యతిరేకించామని భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. అప్పట్లో తాము సుప్రీంకోర్టుకు వెళ్లి ఆపే ప్రయత్నం చేసినా ప్రాజెక్టు ఆగలేదని తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణకు ముంపుపై శుక్రవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన గ్రామాల్లో ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని, పురుషోత్తపట్నం, గుండాల, ఎట్టపాక, కన్నాయగూడెం, పిచ్చుకలపాక గ్రామాలు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆమె అన్నారు.పోలవరం వల్ల భద్రాచలం ప్రాంతానికి శాశ్వత ముంపు ఏర్పడిందన్నారు. ఏపీలో కలిపిన పురుషోత్తపట్నంలో భద్రాచలం రాములవారి మాన్యం వెయ్యి ఎకరాలు ఉందని, ఆ వెయ్యి ఎకరాల దేవుడి మాన్యం ఆంధ్రాకు పోయిందన్నారు. దేవుడేమో తెలంగాణలో ఉన్నాడని.. అక్కడ పట్టించుకునే పరిస్థితి లేక దేవుడి మాన్యం అన్యాక్రాంత మవుతోందన్నారు. దేవుడి మాన్యాన్ని పరిరక్షించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. పోలవరం ముంపుపై సంయుక్త సర్వే నిర్వహించాలని కవిత అన్నారు.ఈ నెల 25న ప్రగతి ఎజెండా పేరిట ఏపీ, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్ గడ్ సీఎంలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఈ అంశాన్ని చర్చించాలని, ఐదు గ్రామాలను వెనక్కి తీసుకొచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి చేయాలని కవిత అన్నారు. కరకట్టల ఎత్తు పెంచుకుంటేనే భవిష్యత్తులో కూడా ఐదు గ్రామాలకు రక్షణ ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. లేదంటే ఎప్పుడైనా భారీ వరదలు వస్తే అన్ని గ్రామాలు మునిగిపోతాయన్నారు. అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నంలో తెలంగాణ జాగృతి సుప్రీం కోర్టును ఆశ్రయించిందన్నారు. 2014లో ప్రధాని మోదీ మొట్ట మొదటి క్యాబినెట్ సమావేశంలో ఏడు మండలాలను ఏపీలో కలపడానికి ఆర్డినెన్స్‌ను ఆమోదించి తెలంగాణకు అన్యాయం చేశారని విమర్శించారు. ఆ ఏడు మండలాలను అన్యాయంగా ఏపీలో కలిపారన్నారు. లోయర్ సిలేరు విద్యుత్తు ప్రాజెక్టును కూడా ఏపీకి అప్పజెప్పారని... బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసి చంద్రబాబు ఏడు మండలాలను తీసుకున్నారని విమర్శించారు. ఇది విభజన చట్టానికి, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని అప్పుడే పార్లమెంటులో మేము గళమెత్తామన్నారు. కేసీఆర్ బంద్‌కు పిలుపునిచ్చినా కేంద్రానికి చీమకుట్టినట్టుగా లేదన్నారు. పోలవరం స్పిల్ వే సామర్థ్యాన్ని 50 లక్షల క్యూసెక్కులకు పెంచుకోవడం వల్ల తెలంగాణకు బ్యాక్ వాటర్ సమస్య ఏర్పడుతుందని, భద్రాచలం రామాలయం మునిగిపోయే ప్రమాదంలో ఉందని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు సామర్థ్యం 36లక్షల క్యూసెక్కుల నుంచి 50లక్షల క్యూసెక్కులకు పెంచుకుంటూ పోవడంతో ముంపు పెరిగిపోతోంది. మానవీయ కోణంలో ఆలోచించి పరిష్కారం చేయాల్సిన అవసరముంది. పురుషోత్తమపట్నం, గుండాల, ఎటపాక, కన్నాయిగూడెం, పిచుకులపాడు గ్రామపంచాయతీలను వెనక్కి ఇవ్వాలి. ఈ నెల 25న ప్రగతి ఎజెండా పేరిట 4 రాష్ట్రాల సీఎంలతో ప్రధానమంత్రి మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఆ ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణకు ఇస్తున్నట్లు ప్రకటించాలని కవిత డిమాండ్ చేశారు.

# ఇంగ్లీష్‌తోనే 'సాధికారత'

మొదటి పేజీ తరువాయి...

స్పష్టం చేశారు.

'నేటి ప్రపంచంలో మాతృభాషతో పాటు ఇంగ్లీష్ కూడా కచ్చితంగా వచ్చి తీరాలి. అప్పుడే వారికి ఉపాధి లభిస్తుంది. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది' అని రాహుల్ గాంధీ అన్నారు. 'భారతదేశంలో ప్రతి భాషకు ఆత్మ, సంస్కృతి, ప్రత్యేకమైన జ్ఞానం ఉన్నాయి. వాటిని మనం కచ్చితంగా గౌరవించాలి. అదే సమయంలో ప్రతి బిడ్డకు ఇంగ్లీష్ నేర్పించాలి. ప్రపంచ దేశాలతో భారత్ పోటీ పడాలంటే, ప్రతి బిడ్డకు సమాన అవకాశం కల్పించాలంటే ఇది మనకున్న ఏకైక మార్గం' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

**ఇంగ్లీష్‌పై అమిత్ షా కామెంట్స్**

మాతృభాష మాట్లాడటంపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఇటీవల కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో ఇంగ్లీష్ మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజ నిర్మాణం ఎంతో దూరం లేదని అన్నారు. దిల్లీలో మాజీ ఐఏఎస్ అధికారి అశుతోష్ అగ్నిహోత్రి రాసిన "మేన్ బూంద్ స్వయం ఖుద్ సాగర్ హూన్' పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. 'భారతదేశ భాషా వారసత్వాన్ని తిరిగి పొంది, మాతృభాషల పట్ల గర్వంతో ప్రపంచాన్ని నడిపించాల్సిన సమయం ఆసన్నమైంది' అని ఆయన అన్నారు.

# గోపన్‌పల్లి భూ వివాదం కేసు

మొదటి పేజీ తరువాయి...

సొసైటీకి, రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డితో పాటు లక్ష్మయ్యలకు మధ్య కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో, 2016లో సొసైటీకి చెందిన స్థలంలోకి కొందరు అక్రమంగా ప్రవేశించారని, అప్పట్లో ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డి ప్రోద్బలంతోనే ఇది జరిగిందని సొసైటీ ప్రతినిధి ఎన్. పెద్దిరాజు ఆరోపించారు. తనను అడ్డుకున్నప్పుడు కులం పేరుతో దూషించారని ఆయన గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు రేవంత్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ కేసును రద్దు చేయాలని అభ్యర్థిస్తూ రేవంత్ రెడ్డి 2020లో హైకోర్టును ఆశ్రయించారు. విచారణ సందర్భంగా రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, ఘటనా స్థలంలో రేవంత్ రెడ్డి లేరని, రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే అప్పటి ప్రభుత్వం ఈ కేసు బనాయించిందని కోర్టుకు తెలిపారు. మరోవైపు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు వాదనలు వినిపిస్తూ, ఫిర్యాదుదారుడైన పెద్దిరాజు 2014లోనే చందానగర్‌లో రేవంత్ రెడ్డిపై ఇలాంటిదే ఒక ఫిర్యాదు చేశారని, అయితే సరైన ఆధారాలు లేకపోవడంతో ఆ కేసును కోర్టు కొట్టివేసిందని గుర్తు చేశారు. అనంతరం 2016లో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో పెద్దిరాజు మళ్లీ ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఈ కేసులో విచారించిన 8 మంది సాక్షుల వాంగ్మూలాల ప్రకారం కూడా రేవంత్ రెడ్డి సంఘటనా స్థలంలో లేరని వారు చెప్పిన విషయాన్ని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువర్గాల వాదనలు పూర్తి కావడంతో, హైకోర్టు ఈ పిటిషన్‌పై తన తీర్పును రిజర్వు చేస్తున్నట్లు ప్రకటించింది.

## మరోమారు సిట్ కార్యాలయానికి ప్రభాకర్ రావు

మొదటి పేజీ తరువాయి...

సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా ప్రశ్నించినట్లు సమాచారం. విచారణలో ప్రభాకర్‌రావు సిట్‌కు పూర్తిగా సహకరించలేదని సమాచారం. కీలకమైన ప్రశ్నలకు సమాధానాలు దాటవేసినట్లు తెలుస్తోంది. దర్యాప్తునకు ప్రభాకర్‌రావు సహకరించడం లేదని సిట్ అధికారులు కోర్టుకు తెలిపే అవకాశముంది.

# చంద్రబాబుతో చర్చలకు సిద్ధం

మొదటి పేజీ తరువాయి...

23న రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉందని, కేబినెట్‌లో బనకచర్లపై చర్చిస్తామని తెలపారు. ఒక అడుగు ముందుకేసి మేమే ఏపీని చర్చలకు పిలుస్తామని, ప్రధాని మోదీ సీట్లో కూర్చోవాలంటే చంద్రబాబు నాయుడు సపోర్టు కావాలని అన్నారు. చంద్రబాబు నాయుడు మళ్లీ అధికారంలోకి రావాలంటే గోదావరి నీటిని తరలించాలని, విభజన చట్టంలో పోలవరానికి మాత్రమే అనుమతి ఉందని, బనకచర్ల అనేది పోలవరానికి అనుబంధ ప్రాజెక్టని పేర్కొన్నారు. బనకచర్లపై తెలంగాణ అభిప్రాయం తప్పక తీసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. 2016, 2018లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2 జీవోలు ఇచ్చిందని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ జీవోల ఆధారంగా వ్యాప్కోస్ 150 పేజీల నివేదిక ఇచ్చిందని, గోదావరి-పెన్నా అనుసంధానంలో బనకచర్ల ఒక భాగమని, 86 రోజుల్లో 400 టీఎంసీలు తరలించేలా బనకచర్ల డిజైన్ చేశారని అన్నారు. గోదావరిలో 968 టీఎంసీలు వాడే వెసులుబాటు తెలంగాణకు ఉందని, కేటాయించింది వాడుకునేందుకు అవకాశం ఇవ్వట్లేదని తెలిపారు. కేటాయింపులు వాడుకునే అవకాశం ఇవ్వకపోవడంతోనే వివాదమని, కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడం మంచిదని సూచించారు. ఈ వివాదం పరిష్కారానికి ఎలాంటి డెడ్‌లైన్ లేదని స్పష్టం చేశారు.

# కడియం శ్రీహరిది నల్లికుట్ల వ్యవహారం

మొదటి పేజీ తరువాయి...

కూర్చోవడానికి కడియం నామోషీగా ఫీలవుతున్నారని అన్నారు. మీడియాతో ఆమె ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ.. పలు అంశాలపై స్పందించారు. కడియం శ్రీహరిపై విమర్శలు గుప్పించారు. ఈసందర్భంగా ఉమ్మడి వరంగల్‌లోని కాంగ్రెస్ కీలక నేతలపై మంత్రి కొండా సురేఖ హాట్ కామెంట్స్ చేశారు. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నల్లికుట్ల మనిషి అని ఆరోపించింది. నేను మంత్రిగా ఉంటే నా ముందు కూర్చోవడానికి నామోషీగా ఫీల్ అవుతున్నాడని పేర్కొనింది. అందుకే నా మంత్రి పదవి పోతుందంటూ తప్పుడు ప్రచారం చేపిస్తున్నాడు అని తెలిపారు. ముఖ్యమంత్రి దగ్గరకు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దగ్గరకు వెళ్లి నా మీద ఉన్నది లేనిది చెబుతున్నాడని చెప్పుకొచ్చారు. తెలుగు దేశం పార్టీలో నడిపించుకున్నట్లు.. ఇక్కడ కూడా నడిపించాలని అనుకుంటున్నాడు అని మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. అయితే, నా అదృష్టం ఉంది నేను మంత్రి అయ్యాను.. ఆయనకు అదృష్టం ఉన్నప్పుడు ఆయన కూడా మంత్రి అయ్యాడని కొండా సురేఖ తెలిపారు. నా కూతురికి అదృష్టం లేదు ఎమ్మెల్యే కాలేదు.. కడియం కూతురికి అదృష్టం ఉంది ఎంపీ అయ్యింది.. నేను ఆమె ఎంపీ పదవి తీయాలని అంటున్నానా అని అడిగారు. అలాగే, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై ఆమె తీవ్రంగా మండిపడింది. భద్రకాళీ టెంపుల్ ఎవరి సొత్తు కాదు.. కొందరు తమ సొత్తు అన్నట్లు ఫీల్ అవుతున్నారు.. నాయిని రాజేందర్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడడం సరికాదు.. ఆయన అభివృద్ధిని అడ్డుకుంటున్నారు.. ఆగమశాస్త్రం ప్రకారమే భద్రకాళి అమ్మవారికి బోనం సమర్పించాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించింది. అక్కడ యాటలు కోస్తారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. అమ్మవారు శాఖాహారి అని అందరికీ తెలుసు.. అక్కడ ఏళ్లుగా పని చేస్తున్న పూజార్ల అభిప్రాయం తీసుకున్నాం.. బల్కంపేట దేవాలయం నుంచి బోనం తీసుకువెళ్లి భద్రకాళి అమ్మవారికి సమర్పిస్తామని మంత్రి కొండా సురేఖ వెల్లడించించారు. అయితే ఈనెల 22న జరగాల్సిన భద్రకాళీ అమ్మవారి బోనాలను తాత్కాలికంగా వాయిదా వేయాలని నిర్ణయించాం. కొందరి అభ్యంతరాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నాం. అసాంఘిక శక్తులతో గొడవలు సృష్టిస్తారనే అనుమానం ఉంది. మాంసాహారంతో బోనాలు చేస్తారని కొందరు తప్పుడు సంకేతాలు తీసుకెళ్లారు. భద్రకాళీ బోనాల నిర్వహణపై సంప్రదింపుల తర్వాత కార్యచరణ ప్రకటిస్తాం. ఆగమశాస్త్రం ప్రకారమే భద్రకాళీ అమ్మవారికి బోనం సమర్పిస్తాం.

### 60 యుద్ధ విమానాలతో ఇరాన్‌లో

# నిప్పుల వర్షం కురిపించిన ఇజ్రాయెల్

**ఇరాన్‌లోని పలు సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ భారీ వైమానిక దాడులు**

**అణు కార్యక్రమంతో సంబంధమున్న ఎస్పీఎన్‌డీ సంస్థ ప్రధాన లక్ష్యం**

**60కి పైగా యుద్ధ విమానాలతో క్షిపణి తయారీ కేంద్రాలపై బాంబుల వర్షం**

**టెహ్రాన్‌లోని ఎస్పీఎన్‌డీ ప్రధాన కార్యాలయం ధ్వంసం చేసినట్లు ఐడీఎఫ్ ప్రకటన**

**ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్‌లో 639 మంది మృతి చెందినట్లు సమాచారం**

**న్యూఢిల్లీ, జూన్ 20 (ప్రభాత ఉదయం)**

ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రస్థాయికి చేరాయి. ఇరాన్‌లోని కీలక సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ శుక్రవారం రాత్రి భీకర వైమానిక దాడులకు పాల్పడింది. 60 యుద్ధ విమానాలతో ఇరాన్ లోని లక్ష్యాలపై నిప్పులు చెరిగింది. ముఖ్యంగా, ఇరాన్ అణు కార్యక్రమంతో సంబంధం ఉందని ఆరోపణలు ఎదుర్కొంటున్న డిఫెన్సివ్ ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ సంస్థ (ఎస్పీఎన్‌డీ) ప్రధాన కార్యాలయంపై బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో దాదాపు 639 మంది మరణించినట్లు ప్రాథమిక సమాచారం. ఇరు దేశాల మధ్య ఈ ఘర్షణ వాతావరణం రెండో వారంలోకి ప్రవేశించింది. ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకోకుండా నిరోధించడమే తమ లక్ష్యమని ఇజ్రాయెల్ మొదటి నుంచి వాదిస్తోంది. అయితే, తమ అణు కార్యక్రమం కేవలం శాంతియుత ప్రయోజనాల కోసమేనని ఇరాన్ పునరుద్ఘాటిస్తోంది. ఇజ్రాయెల్ దాడులకు ప్రతిగా ఇరాన్ కూడా క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసింది. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో, యూరోపియన్ దేశాలు దౌత్య మార్గాల ద్వారా ఇరాన్‌ను శాంతియుత చర్చలకు తీసుకురావడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ విషయంలో తమ దేశం జోక్యంపై రెండు వారాల్లోగా నిర్ణయం తీసుకుంటామని సంకేతాలిచ్చారు. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) వెల్లడించిన వివరాల ప్రకారం, 60కి పైగా యుద్ధ విమానాలు, సుమారు 120 శక్తివంతమైన ఆయుధాలతో ఈ దాడులు జరిగాయి. టెహ్రాన్ పరిసర ప్రాంతాల్లోని పలు క్షిపణి తయారీ కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్నారు. వీటిని ఇరాన్ రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన కీలక పారిశ్రామిక ప్రాంతాలుగా ఐడీఎఫ్ అభివర్ణించింది. క్షిపణి విడిభాగాలు, రాకెట్ ఇంజన్ల తయారీకి ఉపయోగించే ముడి పదార్థాల ఉత్పత్తి కేంద్రాలపై దాడులు కేంద్రీకరించినట్లు తెలుస్తోంది. టెహ్రాన్‌లోని ఎస్పీఎన్‌డీ ప్రధాన కార్యాలయ భవనాన్ని ఈ ఆపరేషన్‌లో విజయవంతంగా ధ్వంసం చేసినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది.

"క్షిపణి విడిభాగాల ఉత్పత్తికి సంబంధించిన సైనిక పారిశ్రామిక ప్రాంతాలు, రాకెట్ ఇంజన్ల తయారీకి వాడే ముడిపదార్థాల ఉత్పత్తి కేంద్రాలపై దాడి చేశాం. ఇరాన్ అణ్వాయుధ ప్రాజెక్టును దెబ్బతీసే చర్యల్లో భాగంగా, టెహ్రాన్‌లోని ఎస్పీఎన్‌డీ ప్రధాన కార్యాలయ భవనంపై కూడా దాడి చేయడం జరిగింది" అని ఐడీఎఫ్ ఒక ప్రకటనలో తెలిపింది.ఎస్పీఎన్‌డీ సంస్థ ఇరాన్ సైనిక సామర్థ్యానికి అవసరమైన అధునాతన సాంకేతికతలు, ఆయుధాల పరిశోధన, అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమ రూపశిల్పిగా పేరుగాంచిన ఫఖ్రి జాదే 2011లో ఈ సంస్థను స్థాపించారు. తాజా పరిణామాలతో పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం మరింతగా ముసురుకుంది.




### ఆటవిక రాజ్యం నుంచి

# బీహార్‌ను బయటపడేశాం

**న్యూఢిల్లీ, జూన్ 20 (ప్రభాత ఉదయం)**

ఈ ఏడాది చివర్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికల జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్-ఆర్‌జేడీ కూటమిపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శల వర్షం కురిపించారు. కాంగ్రెస్-ఆర్‌జేడీలు అధికారం కోసం, తమ సొంత కుటుంబాలను ప్రోత్సహించడంపైనే దృష్టి పెడతాయని విమర్శించారు. కానీ తమ ప్రభుత్వం రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం పని చేస్తుందని అన్నారు. బిహార్‌లోని సివాన్‌లో జరిగిన ర్యాలీలో ప్రసంగించిన ఆయన, రూ.10,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను అంకితం చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిహార్‌లో జంగిల్ రాజ్, గూండా రాజ్ పాలన సాగించి, రాష్ట్రాన్ని దోచుకున్న కాంగ్రెస్-ఆర్‌జేడీలకు ఓట్లు వేయవద్దని ప్రధాని కోరారు.

ప్రధాని మోదీ ఎన్‌డీఏ హయంలో బిహార్‌లో చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. "ఎన్‌డీఏ ప్రభుత్వంలో బిహార్‌లో 1.5 కోట్లకు పైగా ఇళ్లకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చింది. 1.5 కోట్ల ఇళ్లకు నీటి కనెక్షన్ అందించింది. రాష్ట్రంలో 45వేలకు పైగా కామన్ సర్వీస్ సెంటర్లను ప్రారంభించింది. బిహార్ పురోగతి కోసం, మనం ఈ వేగాన్ని నిరంతరం పెంచుకుంటూ పోవాలి. గత 10 ఏళ్లలో బిహార్‌లో దాదాపు 55 వేల కి.మీ మేర గ్రామీణ రోడ్లు నిర్మించడం జరిగింది" అని మోదీ చెప్పారు.

భారతదేశ ఆర్థిక పురోగతిలో బిహార్ పెద్ద పాత్ర పోషిస్తుందని ప్రధాని మోదీ అన్నారు. "నేను నిన్ననే విదేశాల నుంచి తిరిగి వచ్చాను. నేను ప్రపంచంలోని ప్రధాన సంపన్న దేశాల నాయకులతో మాట్లాడాను. భారతదేశం సాధిస్తున్న వేగవంతమైన అభివృద్ధి చూసి, వాళ్లందరూ చాలా ఇంప్రెస్ అయ్యారు. భారత్ కచ్చితంగా ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక సూపర్ పవర్ అవుతుంది. అందులో బిహార్ కచ్చితంగా పెద్ద పాత్ర పోషిస్తుంది" అని ప్రధాని మోదీ అన్నారు.

**జంగిల్ రాజ్!**

'బిహార్‌లో అంతకు ముందు జంగిల్ రాజ్, గూండా రాజ్ ఉండేవి. నేటి యువతీయువకులు 20 ఏళ్ల క్రితం నాటి బిహార్ దుస్థితి గురించి కథలు, కథలుగా విని ఉంటారు. కానీ వారికి ఒకప్పటి జంగిల్ రాజ్ పరిస్థితులు గురించి తెలియదు. ఆ దుస్థితి మళ్లీ రాకూడదు. అందుకే ఎన్‌డీఏ ప్రభుత్వం- బాబూ రాజేంద్ర ప్రసాద్, బ్రజ్‌కిశోర్ ప్రసాద్ వంటి గొప్ప వ్యక్తుల జీవిత లక్ష్యాన్ని దృఢ సంకల్పంతో ముందుకు తీసుకెళ్తోంది. రాష్ట్ర అభివృద్ధికి అనుగుణంగా ఈ రోజు ఈ వేదికపై వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించాం' అని ప్రధాని మోదీ అన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

**న్యూఢిల్లీ, జూన్ 20 (ప్రభాత ఉదయం)**

పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్ సరిహద్దులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దీనితో కారులోని 9 మంది యువకులు మృతి చెందారు. బెంగాల్ జరిగిన ఓ వివాహ వేడుకకు వెళ్లి, తిరిగి వస్తుండగా ఈ ఘోర ప్రమాదం జరిగింది. 'పశ్చిమ బెంగాల్‌లోని పురులియా జిల్లాలోని అడబానా గ్రామంలో ఓ వివాహ వేడుక జరిగింది. ఆ పెళ్లికి ఝార్ఖండ్‌లోని నిమ్దిహ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిలైటాండ్ గ్రామానికి చెందిన పలువురు వెళ్లారు. వాళ్లు శుక్రవారం తిరిగి వస్తుండగా నామ్నోల్ గ్రామ సమీపంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. దీనితో బొలెరో యజమాని సహా అందులోని వారంతా మరణించారు. అయితే మృతులందరూ ఒకే గ్రామానికి చెందిన యువకులు కావడంతో, అక్కడ విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానిక పోలీసుల సాయంతో పోస్ట్ మార్టం తరువాత, మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగిస్తాం' అని నీమ్‌దీహ్ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ శాంతన్ తివారీ తెలిపారు.

**బెంగాల్ భారీగా పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు!**

బెంగాల్, హౌరాలోని బగ్నాన్‌లో గురువారం ఓ ప్రయాణికుల బస్సును, ట్రక్కు ఢీకొంది. ఈ ప్రమాదంలో ముగ్గురు మరణించగా, దాదాపు 26 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ ప్రభుత్వంపై బీజేపీ నాయకుడు సువేందు అధికారి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో రోడ్డు భద్రతా ప్రమాణాలు అడుగంటాయని విమర్శించారు. బెంగాల్ పెరుగుతున్న ప్రాణాంతక ప్రమాదాలకు- మౌలిక రోడ్డు రవాణా సదుపాయాలు కల్పించకపోవడం సహా, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత నిబంధనల అమలులోని వ్యవస్థాగత వైఫల్యాలే కారణమని ఆయన అన్నారు. కనుక ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# శ్రీశైలానికి కొనసాగుతోన్న వరద

**అమరావతి, జూన్ 20 (ప్రభాత ఉదయం)**

శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. కృష్ణా, తుంగభద్ర నదుల నుంచి వరద కొనసాగుతోంది. సుంకేసుల జలాశయం నుంచి 2,248 క్యూసెక్కులు, జూరాల నుంచి 73,303 క్యూసెక్కుల వరద వస్తోంది. మొత్తంగా శ్రీశైలం ప్రాజెక్టులో 75,551 క్యూసెక్కులు చేరుతున్నట్లు అధికారులు తెలిపారు. జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 848.30 అడుగులకు నీటి మట్టం చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 76.31 టీఎంసీలకు చేరుకుంది.

# వ్యవసాయ విద్య గ్లోబల్ హబ్‌గా భారత్

## డాక్టర్ ఆర్ సి అగ్రవాల్

బుద్వేల్, జూన్ 20 (ప్రభాత ఉదయం): రోజు రోజుకు పెరుగుతున్న ప్రమాణాల నేపథ్యంలో భారత వ్యవసాయ విద్య ప్రపంచ గ్లోబల్ హబ్ గా ఎదుగుతుందని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి మాజీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్సీ అగ్రవాల్ అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ లోని ఉద్యాన కళాశాల లో జరిగిన "వ్యవసాయ విద్య, అవకాశాలు పై వర్క్ షాప్" కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.విక్షిత్ భారత్, ఆత్మ నిర్భర భారత్ లో వ్యవసాయ విద్య భాగస్వామ్యం చాలా ముఖ్యమని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలు భారతీయ వ్యవసాయ విద్య వైపు చూస్తున్నాయని ఆయన అన్నారు. ఆవిష్కరణల వైపు విద్యార్థులు మొగ్గు చూపాలని కోరారు. భారత్ 5 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగటంలో వ్యవసాయ ఆధారిత అంకుర పరిశ్రమల పాత్ర చాలా కీలకమని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అనువర్తనాలతో భవిష్యత్తులో గ్రామీణ విప్లవం వస్తుందని రైతుల ఆదాయ మార్గాలు పెరుగుతాయని తెలిపారు. 2029 నాటికి 24.8% సి జి ఏ ఆర్ తో 6.58 బిలియన్ అమెరికన్ డాలర్ల విలువైన అవకాశాలు ఈ రంగంలో ఉంటాయని తెలిపారు. ముడి



బ్రోచర్ ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ ఆర్ సి అగర్వాల్, డాక్టర్ దండ రాజిరెడ్డి, తదితరులు

పరిశ్రమగా దేశంలోని అనేక రంగాలకు ఆధారంగా వ్యవసాయమే ఇప్పటికీ, భవిష్యత్తులో కూడా ఉంటుందని అన్నారు. పండ్లు, మాంసం ఉత్పత్తులకు వినియోగదారులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి అని అన్నారు. 2040 నాటికి 17.7 లక్షల వ్యవసాయ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, 8% పైగా ఉద్యోగ అవకాశాలు ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయని తెలిపారు. వ్యవసాయదారిత ఒకేషనల్ కోర్సులకు సైతం అవకాశాలు బాగా ఉన్నాయని అన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, ఎంటర్టైన్యూర్షిప్ యూత్ స్కిల్స్, పారిశ్రామిక రంగాలలో విద్యార్థులు పట్టు సాధించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఢిల్లీలోని పలు పాఠశాలలో 6,7,8 తరగతులలో ఒక వారం వ్యవసాయ కోర్సు పైలెట్ ప్రాజెక్టు విజయవంతమైందని దీంతో వ్యవసాయం, రైతు పట్ల గౌరవం, వ్యవసాయ గొప్పతనం విద్యార్థి దశ నుంచే తెలిసిందని, దేశమంతా ఈ పథకం ప్రవేశపెట్టాలని ఆయన కోరారు. భారతీయ పరిశోధన మండలి, రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి అన్నారు. భారతీయ వ్యవసాయ విద్యా ప్రమాణాలు ప్రపంచంతో పోటీపడే విధంగా ఉన్నాయని ఆయన తెలిపారు. డాక్టర్ అగర్వాల్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ గా ఉన్న కాలంలో విశ్వవిద్యాలయాలకు అనేక నిధులు అందాయని డాక్టర్ రాజిరెడ్డి, తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జ్ఞాన ప్రకాష్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఐఓఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్కే మాతూర్, నారం డైరెక్టర్ డాక్టర్ లాల్, డైరెక్టర్ డాక్టర్ శరవనన్ , వర్సిటీ రిజిస్టర్ డాక్టర్ భగవాన్, డీన్ డాక్టర్ చీనా, కన్సల్టెంట్ డాక్టర్ కె. వీరాంజనేయులు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ శ్రీనివాసన్, డాక్టర్ పి. ప్రశాంత్, డాక్టర్ సైదయ్య, శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్. చిత్రంలో అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు

# అత్తాపూర్‌లో వాహనాల తనిఖీ

బుద్వేల్ జూన్ 20(ప్రభాత ఉదయం): అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి 10 గంటల నుంచి శుక్రవారం మద్యాహ్నాం 1గంటల వరకు పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహించారు. వివరాలను రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు తో కలసి వెల్లడించారు. చింతల్మెట్, నందిముస్లయిగూడ, ఎం ఎం పహాడీ ప్రాం తాలలో వాహనాల తనిఖీలు చేయడం జరిగిందన్నారు. ముస్క్ మహల్ లో ఎవరైన గంజాయి త్రాగుతున్నారా అని వివరాలు సేకరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రెండు డ్రంకన్ డ్రైవ్ కేసులను బుక్ చేయడం జరిగిందన్నారు. లైసెన్సు లేకుండ వాహనాలను నడుపుతున్న ఎనిమిది మందిపై కేసులు నమోదు చేశామన్నారు. సులేమాన్ నగర్ లో 12 మంది రౌడీషీటర్ల ఇళ్లలో సోదాలు చేయడం జరుగగా, రౌడీ షీటర్లందరు. ఇళ్లలోనే ఉన్నారన్నారు. ఫెనాల్టి చెల్లించకుండ వాహనాలను నడుపుతున్న వారి నుంచి రూ. 20, 775 లను వమాలు చేయడం జరిగిందన్నారు.

## ఇంట్లో గొడవ పడ్డ ఓ యువకుడు ఆత్మహత్య

బుద్వేల్, జూన్ 20(ప్రభాత ఉదయం): ఇంట్లో గొడవ పడి బయటకు వెళ్లిన ఓ యువకుడు మద్యం సేవించి వచ్చి శుక్రవారం తెల్లవారుజామున ప్యానుకు చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి... రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ కేశవనగర్ సాయి వెంకట రెసిడెన్సీ లో నివాసం ఉండే కంచుకట్ల చంద్రశేఖర్ (24) డ్రైవర్ గా పనిచేస్తాడు. వివాహం కాలేదు. గురువారం రాత్రి ఇంట్లో గొడవ పడి బయటకు వెళ్లిన చంద్రశేఖర్ రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. తెల్లవారు జామున ప్యాన్ కు చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం అందజేయగా ఎస్ఐ భానుమతి సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిం చారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చంద్రశేఖర్ మరణానికి గత కారణాలు తెలియరాలేదని పోలీసులు తెలిపారు.



చంద్రశేఖర్



వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనం ముందు బైఠాయించి నిరసన తెలుపుతున్న అభ్యర్థులు

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ వార్డెన్ నియామాకలు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు వాయిదా

### నిరసనకు దిగిన అభ్యర్థులు

బుద్వేల్, జూన్ 20(ప్రభాత ఉదయం) : కాంటాక్ట్ పద్ధతిన అసిస్టెంట్ వార్డెన్ల నియామకాల కోసం శుక్రవారం వాక్ ఇన్ ఇంటర్వ్యూ కు పిలిచి, ఇప్పుడేమో వాయిదా వేశామని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాయం అధికారులు చెబుతుండటం బాధాకరమని ఇం టర్వ్యూలకు హాజరు కావడానికి వివిధ జిల్లాలకు చెందిన 500 మంది అభ్యర్థులు వా పోయారు. ఇంటర్వ్యూల కోసం రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి వచ్చిన అభ్యర్థులు ఇంటర్వ్యూలు వాయిదా పడ్డాయని తెలియడంతో వర్శిటీ పరిపాలన భవనం ముందు ఉదయం 10 గంటల నుంచి మద్యాహ్నాం వరకు నిరసన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని పట్టుబడుతు వర్శిటీ పరిపాలన భవనం ముందు. నినాధాలు చేస్తు బైఠాయించారు. రాజేంద్రనగర్ లో గల ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హాస్టళ్ల లో అసిస్టెంట్ వార్డెన్ లుగా కాంట్రాక్టు పద్ధతిన 10 మంది మహిళలను, 10 మంది పురుషులను భర్తీ చేయడానికి వర్శిటీ వెబ్ సైట్ లో ఈ నెల 9వ తేదీన ఓ ప్రకటనను పెట్టారు. ఆ తర్వాత ఈ నెల 17న అసిస్టెంట్ వార్డెన్ల నియామకాలకు నిర్వహించాల్సిన వాక్ ఇన్ ఇంటర్వ్యూలను వాయిదా వేస్తున్నట్లు తిరిగి వెబ్ సైట్ లో పెట్టారు. అది చూడని 500మంది అభ్యర్థులు వివిధ జిల్లాల నుంచి రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం వద్దకు రావడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది.

**తిరిగి ఎప్పుడు ఇంటర్వ్యూలు నిర్వహించేది తర్వాత ప్రకటిస్తాం: రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ :**

వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న ఆసిస్టెంట్ వార్డెన్ పోస్టుల కోసం ఇంటర్వ్యూలకు వచ్చిన వారితో వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ మద్యాహ్నాం సమావేశం అయ్యారు. కొన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల ఆసిస్టెంట్ వార్డెన్ నియాకాలకు జరుగాల్సిన వాక్ ఇన్ ఇంటర్వ్యూలను వాయిదా వేశామన్నారు. ఆ విషయాన్ని వర్శిటీ వెబ్ సైట్ లో పెట్టడం జరిగిందన్నారు. ఇంటర్వ్యూలకు అర్హులైన వారిని పిలిచి వారి అర్హతలను స్క్రీనింగ్ చేసిన ఆనంతరం ఇంటర్వ్యూలు పెట్టాలా.. లేదా ఇంటర్వ్యూలు ఎలా నిర్వహించాలనే విషయంపై చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. ఏ విషయాన్ని తిరిగి నోటిఫికేషన్ ను విడుదల చేస్తామని తెలిపారు. దీంతో నిరసనకు దిగిన అభ్యర్థులు తమ తమ ప్రాంతాలకు వెళ్లిపోయారు.




సంకల్ప సభలో మాట్లాడుతున్న బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోసుపల్లి ప్రతాప్

## మోదీ పాలనలో ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా భారత్

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోసుపల్లి ప్రతాప్

బుద్వేల్, జూన్ 20 (ప్రభాత ఉదయం): ప్రధానమంత్రి మోడీ పాలనతో దేశం అభివృద్ధిలో ఎంతో ముందుకు దూసుకెళ్లిందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు బోసుపల్లి ప్రతాప్ అన్నారు.రాజేంద్రనగర్ అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చ ఆధ్వర్యంలో సంకల్ప సభ మాణిక్యమ్మ కాలనీలో జోగి రవి చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోసుపల్లి ప్రతాప్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియ చేయాలని కోరారు.ప్రపంచంలో మొదటి ఐదు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో భారత్ కూడా చేరిందన్నారు.మోదీ సర్కారు అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలతో బడుగ బలహీన వర్గాలకు ఎనలేని చేకూరుతోందన్నారు.మానవ వనరుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ 'న్యూ ఇండియా'కు మోదీ ప్రభుత్వం పునాది వేసిందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చ కార్యదర్శి పురుషోత్తం, రాష్ట్ర కార్యదర్శి రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరని సదానంద్, నరేందర్, ప్రశాంత్, జిల్లా అధ్యక్షుడు ఎస్సీ మోర్చా జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి కోరని క్రాంతి, సత్యనారాయణ, గణేష్ లతో పాటు బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ పి మల్లేష్ యాదవ్, ఈ వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఉపకరణాల దరఖాస్తు గడువు పొడిగింపు

### జిల్లా మహిళా శిశు సంక్షేమం దివ్యాంగులు వయవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిని ఫ్లోరెన్స్

జనగామ, జూన్ 20 (ప్రభాత ఉదయం): తెలంగాణ ప్రభుత్వం వికలాంగులు వయోవృద్ధులు శాఖ, తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ ద్వారా జిల్లాలోని వికలాంగులకు సహాయ ఉపకరణాలు మంజూరు చేసేందుకు గాను 2024-25 ఆర్థిక సంవత్సరమునకు కోరిన దరఖాస్తు గడువును ఈ నెల 27వ తేదీ వరకు పొడిగింపు చేసినట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని ఫ్లోరెన్స్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన దివ్యంగులు https://tgobmms.cgg.gov.in ఆన్లైన్ ద్వారా ఈనెల 27వ తేదీ వరకు దరఖాస్తు సమర్పించవచ్చునని తెలియజేశారు. ఇతర వివరములకు కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని జనగామ లో కార్యాలయ పనివేళ్లలో సంప్రదించాలని దివ్యాంగుల టోల్ ఫ్రీ నెంబర్ 155326 కు సంప్రదించాలన్నారు.



పోచమ్మ తల్లి ని దర్శించుకుంటున్న భక్తులు

## ఘనంగా పోచమ్మ దేవాలయ 18వ వార్షికోత్సవం

### ప్రత్యేక పూజలు చేసిన భక్తులు

బుద్వేల్, జూన్ 20 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం 18వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దేవాలయ కమిటీ అధ్యక్షుడు దుంబాల ఉమారెడ్డి, ప్రధాన కార్యదర్శి కొమిరె గణేష్ ఆద్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పోచమ్మ తల్లి ఆశీస్సులే తమకు శ్రీరామరక్ష అని బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి వార్షికోత్సవ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ.. అమ్మవారి అనుగ్రహంతో రాజేంద్రనగర్ అన్ని రకాలుగా బాగుందన్నారు. దైవ చింతన ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. మనసుకు నచ్చిన దేవుని సన్నిదికి వెళ్లి దర్శించుకుంటే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. పోచమ్మ తల్లి అందరినీ చల్లగా దీవించాలని, ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జీవించేలా అమ్మ వారు కృప చూపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎం రాంబాబు యాదవ్ , యాదగిరి, జోగి రవి, బాబురావు, వేణుగోపాల్, వీర్లపల్లి నవీన్, కరణం రఘు ముదిరాజ్, రమేష్, డి . బాలరాజ్ , పీర్లగూడెం జంగయ్య, పీర్లగూడెం వెంకట స్వామీ, పీర్లగూడెం శివరాం తదితరులు పాల్గొన్నారు.



చెట్ల కొమ్మలను తొలగించి రోడ్లపై వదిలేసిన విద్యుత్ శాఖ అధికారులు

## రోడ్డుపై చెట్ల కొమ్మలు తొలగించని విద్యుత్ శాఖ అధికారులు

### ఇబ్బందులు పడుతున్న ప్రజలు

### చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరుతున్న స్థానికులు

రాజేంద్రనగర్,జూన్20(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.వర్షాకాలం నేపథ్యంలో చెట్లను నరికివేసే పనిని ముందేసుకున్న అధికారుల నిర్లక్ష్య ధోరణితో విద్యుత్ను అడ్డగోలుగా తీసివేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేశారు.ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.దుకాణాల ముందు అడ్డదిడ్డంగా విద్యుత్ శాఖ అధికారులు చెట్లను నరికి పడేసి వెళ్లిపోయారు.వాటిని ఎవరు తొలగిస్తారని ప్రజలు ప్రశ్నిస్తే మున్సిపల్ అధికారులు తొలగిస్తారంటూ చేతులు దులిపేసుకున్నట్లు స్థానికులు మండిపడ్డారు.మున్సిపల్ అధికారులను అడిగితే చెట్లు నరికి వేసిన వారే తొలగిస్తారంటూ తప్పించుకుంటున్నట్లు స్థానికులు తెలుపుతున్నారు.దీంతో విరిగిన చెట్ల కొమ్మల కారణంగా స్థానికంగా దోమలు వృద్ధి చెంది అనారోగ్యాల బారిన పడుతున్నామని ప్రజలు తెలుపుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని,స్థానికులు విద్యుత్ శాఖ ఉన్నత అధికారులను కోరుతున్నారు.

# ప్రజా సమస్యలను విస్మరిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

## మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్

రాజేంద్రనగర్,జూన్20(ప్రభాత ఉదయం) ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పూర్తిగా వైపల్యం చెందారని మైలార్దేవ్పల్లి డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ ఆరోపించారు.శుక్రవారం ఆయన బీఆర్ఎస్ సీనియర్ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించినందుకు రాష్ట్ర ప్రజలతో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలు తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారని అన్నారు.ఎన్నికల సమయంలో ప్రగల్భాలు పలికి ఇచ్చిన ఏ ఒక్క హామీని సరిగా నెరవేర్చకపోవడంతో రాష్ట్ర ప్రజలు తీరా ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు.10 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎంతో సుఖసంతోషాలతో ఉన్నారని ఆయన గుర్తు చేశారు.రైతుబంధు,రైతు బీమా,నిరంతర విద్యుత్తు సరఫరా,వృద్ధులు,వికలాంగులు,వితంతువులకు పింఛన్లు,నూతన రేషన్ కార్డులు,కెసిఆర్ కిట్టు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కేసిఆర్ కే చెందుతుందన్నారు.కోట్లాది రూపాయలను వెచ్చించి కాళేశ్వరం వంటి గొప్ప ప్రాజెక్టును నిర్మించిన ఘనుడు



సమావేశంలో మాట్లాడుతున్న మైలార్ దేవుపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్

కేసీఆర్ అని ఆయన అన్నారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలన కొనసాగించే అవగాహన లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు.కనీసం రైతులకు ప్రజలకు కోతలులేని విద్యుత్తును సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం ఇక రాష్ట్రాన్ని ఏం పాలిస్తుందని ప్రజలు అయోమయ స్థితిలో ఉన్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.ప్రజలకు నచ్చిన ప్రజలు మెచ్చిన పాలన తిరిగి రావాలంటే రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీతోనే అది సాధ్యమని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనతో పరిపాలన చేత కాదని ఇప్పటికే చేతులెత్తేసరని స్పష్టం చేశారు.మహిళలు అడగకుండానే ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రవేశపెట్టి మహిళలు జుట్లు పట్టుకొని కొట్టుకునే పరిస్థితిని తీసుకొచ్చిన రేవంత్ రెడ్డి సర్కారుకు ప్రజలంతా తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురుగాలి వీస్తుందని,రానున్న ఎన్నికల్లో ఆ పార్టీ ప్రజల ఆగ్రహానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో గల ఐదు డివిజన్లలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో అపరిశుభ్రత వాతావరణంలో ప్రజలు అంటురోగాల బారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ హయాంలో అధికారులు సైతం పనిచేయడం లేదని ఆయన దుయ్యబట్టారు.కార్పొరేట్,ఎమ్మెల్యే ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో బిజెపి కాంగ్రెస్ పార్టీలకి బుద్ధి చెప్పడమే ప్రజల లక్ష్యంగా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతుంటే బిజెపి కాంగ్రెస్ పార్టీలు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నా ప్రజా సమస్యలతో తమకేమి సంబంధం అన్న విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా,రాఘవేంద్ర యాదవ్,రాము యాదవ్,రాజేష్ యాదవ్,ఎడ్ల కాడి సూర్యం,భూదేవి,అరుణ రెడ్డి,మైసి రెడ్డి,భగవాన్ దాస్,భాస్కర్,చిరంజీవి,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత భారత్‌కే దక్కుతుంది



ప్రపంచ యోగా దినోత్సవం లో పాల్గొన్న బీజేపీ షాద్ నగర్ నియోజకవర్గం ఇంచార్జి అంధె బాబన్న

## షాద్ నగర్ బీజేపీ ఇంచార్జి అందే బాబన్న

చిక్కడపల్లి, జూన్ 20 (ప్రభాత ఉదయం) : యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత భారత్ కే దక్కుతుందని షాద్ నగర్ బీజేపీ ఇంచార్జి అందే బాబన్న( య్య ) అన్నారు . ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం నగరంలోని ఎన్టీఆర్ స్టేడియంలో కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో యోగా డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా అందే బాబన్న మాట్లాడుతూ యోగా ద్వారా మనిషిలో ఆధ్యాత్మికత



ఎంపీ ఈటెల రాజేందర్ తో అందే బాబన్న

పెంపొందుతుందన్నారు. అదే సందర్భంలో ఆరోగ్యం గా ఉండడానికి యోగా ఎంతగానో ఉ పయోగపడుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలన లో యోగాకు ప్రత్యేక స్థానం ఇచ్చారన్నారు. ప్రతి ఒక్కరూ యోగ అభ్యాసం చేయడం మంచిదన్నారు.



బుద్వేల్‌లోని హెచ్ ఎం డీ ఏ భూములను పరిశీలిస్తున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

## బుద్వేల్‌లోని హెచ్ఎండీఏ భూములను పరిశీలించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ క్రిష్ణారావు

బుద్వేల్, జూన్ 20(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ మండలం బుద్వేల్ లో గల హెచ్ఎండీఏ భూములను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణారావు పరిశీలించారు. హుచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, ఆదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, రాజేం ద్రనగర్ ఆర్డీవో వెంకటరెడ్డి, పీడీ హౌసింగ్ నాయక్, రాజేంద్రనగర్ తహసీల్దార్ బి.రాములు తదితరులతో కలసి ఆయన బుద్వేల్ భూములను పరిశీలించారు. ఈ భూములను గత ప్రభుత్వం వేలం వేసారు. అంతకు ముందు ఆయన శంషాబాద్ మండలం కొత్వాల్ గూడ గ్రామ పంచాయతీ పరిధిలోని హిమాయత్ సాగర్ లో ఏర్పాటు చేస్తున్న ఈకో పార్కును పరిశీలించారు. అనంతరం కోకాపేట్ భూములను పరిశీలించినట్లు తెలిసింది.



హిమాయత్ సాగర్ జలాశయం ఒడ్డున ఏర్పాటు చేసిన ఈ కో పార్కును పరిశీలిస్తున్న చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు



నగరంలోని ఎన్ టీ ఆర్ స్టేడియం లో శుక్రవారం ఉదయం జరిగిన ప్రపంచ యోగా దినోత్సవం లో పాల్గొన్న బీజేపీ మహిళా మో కార్యదర్శి మేకల వనితా దామోదర్ రెడ్డి

## యోగా ద్వారా ఆరోగ్యం

### మేకల వనితా దామోదర్ రెడ్డి



చిక్కడపల్లి, జూన్ 20(ప్రభాత ఉదయం) : యోగా ద్వారా ఆరోగ్యమని బీజేపీ మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితా దామోదర్ రెడ్డి అన్నారు. కేంద్రమంత్రి జీ కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉ దయం నగరంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన ప్రపంచ యోగా దినోత్సవం లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకల వనితా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం యోగాకు ప్రపంచస్థాయి గుర్తింపును తీసుకు వచ్చారన్నారు. ప్రతి ఒక్కరు రోజు క్రమం తప్పకుండా యోగా చేయడం మంచిదన్నారు. యోగా చేయడం ద్వారా ఆరోగ్యం బాగుంటుందని సూచించారు. శనివారం జరిగే యోగాలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.



## ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 20(ప్రభాత ఉదయం)ప్రభుత్వపాఠశాలలో మౌళిక వసతులు కల్పించాలని కోరుతూ శ్రీసంత్ సేవాలాల్ సేన జిల్లా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేటీ దొడ్డి మండలంలో ప్రభుత్వ పాఠశాలలో పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులను నియమించి, మౌళిక వసతులు కల్పించాలని కోరగా స్పందించిన అధికారులు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ఎం.రవి నాయక్, ఉ పాధ్యక్షులు ఎన్.రవి నాయక్, శ్రీను నాయక్, చంద్రు నాయక్, మహేష్ నాయక్ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం: మంత్రి వాకిటి శ్రీహరి



ఇందిరమ్మ ఇండ్ల ధ్రువీకరణ పత్రాల జారీ కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



మంత్రి వాకిటి శ్రీహరితో ఈర్లదిన్నె మాజీ ఎంపీటీసీ చుక్క వెంకట్ రెడ్డి, నాయకుడు మోరెడ్డి వెంకట్ రాములు



లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న మంత్రి శ్రీహరి

అమరచింత, జూన్ 20(ప్రధాత ఉదయం) అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే బాధ్యత నాదీ అని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖల మంత్రి వాకిటీ శ్రీహరి పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించి మొట్టమొదటి సారిగా శుక్రవారం అమరచింతకు విచ్చేసిన సందర్భంగా టి పి సి సి అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రిని గజ మాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అభిమానుల మధ్య భారీ ర్యాలీ కొనసాగింది. మంత్రి వాకిటి శ్రీహరి పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి దర్శించుకుని పూజలు చేశారు. ప్రధాన చౌరస్తాలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్,భగత్ సింగ్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు



సీనియర్ నాయకులు సర్వారెడ్డిని సన్మానిస్తున్న మంత్రి శ్రీహరి

అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను పంపిణి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని ఆగమాగం చేసింద్రని, మాటల మాంత్రికుడు కేసీఆర్ అని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మక్తల్ నియోజకవర్గం లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరైన దాఖలాలు లేవన్నారు. పోరాటాల గడ్డ అమరచింతలో పేద కార్మికులు ఉన్నారు ఒకరి కన్నా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 17 పూర్తయిన వేళలో అమరచింత మండలంలో 51 కోట్ల రూపాయలు అభివృద్ధి పను లు చేశామని తెలిపారు. అమరచింత మండలంలో 244 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు ఇంకా 250 పైన ఇందిరమ్మ రెండో విడతగా అర్హులైన లబ్ధిదారులకు మంజూరు అయితుందని తెలిపారు. అనంతరం 244 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమం అనంతరం కాంగ్రెస్ నాయకులు చుక్క చిన్న ఆశి రెడ్డి, చుక్క వెంకట్ రెడ్డి, సర్వారెడ్డి, మేకల వెంకట్ రెడ్డి, వదిగడ్డ వెంకటయ్య, మొరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగస్తులు వివిధ గ్రామాల నాయకులు, కుల సంఘాల నాయకులు మంత్రి వాకిటి శ్రీహరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్,నాయకులు మహేందర్ రెడ్డి, అరుణ్ కుమార్, పి విష్ణు, పి తిరుమలేష్, హనుమంతు నాయక్, కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, బి రాజారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ కుమార్

కూకట్‌పల్లి, జూన్ 20 (ప్రభాత ఉదయం) బాపట్ల జిల్లా, రేపల్లె మండలం, వడ్డి వారి పాలెం గ్రామం లోని సావిత్రి గణేష్ జిల్లా పాఠశాలలో జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో 43 సంవత్సరాల క్రితం అదే పాఠశాలలో తనతో పాటు చదివిన మిత్రులతో కలసి ఆనాటి మధుర స్మృతులను తలుచుకొని ఆనందంతో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మా రెడ్డి ప్రేమ కుమార్ ఆలింగనాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతు కీర్తి శేషులు మహానటి సావిత్రి గణేష్ ఈ పాఠశాలను కట్టించారని ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉద్యోగలలో, వ్యాపారలలో, రాజకీయలలో మంచి విజయాలను సాధిస్తున్నారని, తాను ఈ పాఠశాలలో చదవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అని అన్నారు. అనంతరం ఈ సంవత్సరం సావిత్రి పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తీర్ణులై 570 మార్కులకు కంటే ఎక్కువ వచ్చిన ప్రథమ, ధృతీయ, తృతీయ విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## అనాధాశ్రమానికి రూ1 లక్ష అందజేసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్‌పల్లి, జూన్ 20 (ప్రభాత ఉదయం) సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు సమాజాభివృద్ధికి చేయగలిగినంత కృషి చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు. మూసాపేట హెచ్పి రోడ్ లోని సాయి సేవా సంఘం ఆహ్వానం మేరకు అనాధ పిల్లల ఆశ్రమంలో శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటలు, కళలు, వివిధ నృత్యాల్లో తమ ప్రతిభ పాటవాలను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ చిన్నారుల క్రమశిక్షణ అహుతులను విశేషంగా ఆకట్టుకుంది. సాయి సేవా సంఘం చిన్నారులను తీర్చిదిద్దుతున్న విధానాన్ని రమేష్ అభినందించారు. అనాధ పిల్లల పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ పరిస్థితులపై చెలించిన రమేష్ తనవంతుగా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అప్పటికప్పుడే ప్రకటించారు. దీనిపై ఆశ్రమ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. వారు రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘ ప్రతినిధులు ప్రదీప్, అరుణ, సుశీల, నాయకులు లక్ష్మయ్య, శివ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాకి రెండు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ, జూన్ 20(ప్రభత ఉదయం): రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నియోజకవర్గాలలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను(ఏటీసీ) ఏర్పాటు చేయాలని సంకల్పించిందని, ఇందులో భాగంగా జిల్లాలోని జనగామ నియోజకవర్గానికి అలాగే స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గానికి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు మంజూరయ్యాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని. అందులో భాగంగా అసెంబ్లీ నియోజకవర్గాలలో ఏటీసీ లను ఏర్పాటు చేస్తుందన్నారు. ఇప్పటికే ఉన్న ప్రభుత్వ ఐటీఐ లో ఎన్ సీవీ టీ అనుమతించిన ఇండస్ట్రీ 4.0 ట్రేడ్స్ ఆధారంగా యువతకు ఆధునిక నైపుణ్య శిక్షణ అందించేందుకు టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ భాగస్వామ్యంలో ఈ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల స్థాపించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఏటీసీ సెంటర్ల ద్వారా శిక్షణ పూర్తిచేసుకున్న వెంటనే యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించేందుకు దోహదపడినట్లు అవుతుందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఐటీఐ (పారిశ్రామిక శిక్షణ సంస్థలు)ను ఎటీసీ (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్)లుగా అప్‌గ్రేడ్ చేసిందన్నారు. ఈ కేంద్రాలలో శిక్షణ పొందిన తర్వాత, యువత తమ సొంత కంపెనీలను కూడా ఏర్పాటు చేసుకోవచ్చన్నారు

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

## రాజేంద్రనగర్, మైలార్దేవ్పల్లి, గగన్ పహాడ్, కిస్మత్పూర్, నార్సింగి, షాపూర్ సెక్షన్లలో...



రాజేంద్రనగర్/బండ్లగూడ/నార్సింగి/శంషాబాద్, జూన్ 19(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్తు సబ్స్టేషన్ పరిధిలో ఎస్ సి ఎ ఆర్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని గ్రీన్ విచ్ విద్యుత్ పీటర్ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రెస్టేజ్, పరిసర ప్రాంతాలు, ప్రెస్టేజ్ విద్యుత్ పీటర్ పరిధిలో గల ప్రాంతాలైన గ్రీన్ వాక్, మానస వ్యాలీ, రాజేంద్రనగర్, మాణిక్యమ్మ కాలనీ, గాంధీనగర్, పరిసర ప్రాంతాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం దుర్గాప్రసాద్ తెలిపారు.

**గగన్ పహాడ్ లో...**

జగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో గోల్డ్ డ్రాప్ విద్యుత్ ఫీడర్ పరిధిలో సిటాడల్, దివ్య శక్తి ప్రాంతాలలో 9.00 నుండి 12.00 వరకు,పద్మశాలిపురం ఫీడర్ 9.00 నుండి. మధ్యాహ్నం 12.00 గంటల వరకు పద్మశాలిపురం, ఆప్కో కాలనీ, మధుబన్ కాలనీ, టి ఎన్జీవోస్ కాలనీ, ఆర్ఇసి విద్యుత్ ఫీడర్ , ఆరామ్ఘర్ బికనిర్వాలా, పర్వర్ధభ, తమిళనాడు హోటల్ 9. 00 నుండి 12.00 , పిలి కాన్ రబ్బర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 నుండి 3.30 , మెట్రో మాల్ విద్యుత్ స్పీకర్ పరిధిలో 2.30 నుండి 3.30 గంటల వరకు గగన్ పహాడ్, మెట్రో మాల్ ప్రాంతం వెనుక వైపు

**గగన్పహాడ్ విభాగం**

కిస్మత్ పూర్ లో...

ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు. రాక్ చర్చి ఫీడర్ శ్రీ సాయి కాలనీ, ప్రభుత్వ పాఠశాల, రాఘవేంద్ర కాలనీ, ఫైన్ ఆర్ట్స్ కాలనీ, ఎన్ఆర్ఐ టౌన్షిప్, రాధా రియాలిటీ, వివేకానంద కాలనీ, యాదాద్రి కాలనీ, ఓం నగర్ కాలనీ, ఎస్ ఎం ఎన్క్లేవ్ 1 %ఙ% 2, సిఎల్ విల్లాస్, పూజా విల్లాస్, రాక్ చర్చి %ఙ% కృతి విల్లాస్ మొదలైన వాటిలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది , ఉదయం 09:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. కిస్మత్పూర్ డిఫెన్స్ కాలనీ ఫీడర్ పరిధిలో ఆర్వి నిర్మాణ్, ట్రంప్ విల్లా, సా ఐ బాబా కాలనీ, డిఫెన్స్ కాలనీ, రామ్ కీ విల్లా, క్వాదర్, ఎన్ఆర్ఐ మొదలైన వాటిలో మధ్యాహ్నం 02:30 నుండి సాయంత్రం 05:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. కిస్మత్పూర్ సబ్–స్టేషన్ ప్రభావిత ప్రాంతాల నుండి వెలువడే ఎల్ వి ప్రసాద్ ఫీడర్ పై విద్యుత్ ఆపివేయబడుతుంది, కే టి టి కాలనీ, శ్రీ బాలాజీ ఎన్క్లేవ్, రాజా సేత్ర, గిరిధారి, గిరిధారి విస్తా, దర్గా కాలిస్థాన్, ఎల్ వి ప్రసాద్, సమ్మేళన ప్రసాద్, 800 గజాలు %ఙ% 60 గజాలు. మొదలైనవి , సాయంత్రం 04:00 నుండి 04:30 గంటల వరకు బండ్లగూడ ఫీడర్ లో స్నేహిత హిల్స్ , అర మైసమ్మ మెయిన్ రోడ్, కాళికా నగర్, ఎన్ఎఫ్సి కాలనీ, మల్లికార్జున నగర్, వికాస్ కేర్, అదాష్నగర్, న్యూకార్జున నగర్, ఆసుపత్రి 5 నగర్, ద్వారకా నగర్, యాదవ మిత్ర కాలనీ, శ్రీరెడ్డి సాయిబాబా కాలనీ, ప్రశాంత్ కాలనీ, ప్రశాంత్ నగర్ కమిటీ హోల్, భారతి నగర్ మొదలైనవి మధ్యాహ్నం 03:00 నుండి 03:30 వరకు. స్నేహిత హిల్స్ ఫీడర్ పరిధిలోని మైఖేల్ కాలనీ, వినాయకనగర్, డిడి కాలనీ, కాళి మందిర్, ఎన్ఎఫ్సి కాలనీ, ఆదర్శనగర్, ఎక్సైజ్ అకాడమీ, అభ్యుదయనగర్, అరుణోదయనగర్, సంధ్యానగర్, జి ఆర్ నగర్, మాచన్పల్లి ఎన్క్లేవ్ మొదలైన వాటి నుండి వెలువడే డాన్ బాస్కో ఫీడర్ పై నిర్వహణ మరియు చెట్ల నరికివేత పనుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు.

**హిమాయత్ సాగర్ లో...**

హిమాయత్సాగర్ విభాగంలో కొత్త ,ఇతర నిర్వహణ పనుల నిర్మాణం కోసం కింది ఫీడర్లపై విద్యుత్తు నిలిపివేయబడుతుంది.

కిస్మత్పూర్ లో... ఇస్మార్ట్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 09:00 గంటల నుండి. నుండి 09:30 గం 33/11 %ఖఎ% గంధంగూడ సబ్–స్టేషన్ నుండి వెలువడే 1 %ఖఎ% కాళీ మందిర్ ఫీడర్, ప్రభావిత ప్రాంతాలు: సింధు లోయ, సంజ్ఞ గాంధీ నగర్, భవానీ కాలనీ, బైరాగిగూడ, శివ సాయి నగర్, సుబ్రహ్మణ్య కాలనీ, రంగా రెడ్డి కాలనీ, దత్తాత్రేయ కాలనీ, వాల్మీకోని, గంధంగూడ గృహాలు మొదలైనవి.,

10:30 గంటల నుండి 11:00 గంటల వరకు.

33/11 కెవి స్నేహిత హిల్స్ నుండి ఎమానేటింగ్ చేస్తున్న 11 కెవి పి%ఙ%టి కాలనీ ఫీడర్

ప్రభావిత ప్రాంతాలు: పి%ఙ%టి కాలనీ ఎ, బి, సి, డి స్పెషల్ బ్లాక్స్, కీర్తి రిచ్మండ్ విల్లాస్ మొదలైనవి,

మధ్యాహ్నం 14:30 గంటల నుండి. 17:30 గంటల వరకు

గంధంగూడ సబ్–స్టేషన్ నుండి వెలువడే కాళీ మందిర్ ఫీడర్,

సింధు లోయ, సంజ్ఞ గాంధీ నగర్, భవానీ కాలనీ, బైరాగిగూడ, శివ సాయి నగర్, సుబ్రహ్మణ్య కాలనీ, రంగా రెడ్డి కాలనీ, దత్తాత్రేయ కాలనీ, వాల్మీకోని, గంధంగూడ గృహాలు మొదలైనవి.,

గంధంగూడ సబ్ స్టేషన్ పరిధిలో గల వాంటేజ్ ఫీడర్

పరిధిలోని వనటేజ్ కాంప్లెక్స్ ప్రక్కనే ఉన్న విల్లాలు

ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ తెలిపారు.

**మైలార్దేవుపల్లిలో..**

మైలార్దేవ్పల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో గల దుర్గా నగర్ ఫీడర్ మధ్యాహ్నం 15:00 నుండి 15:30 వరకు

దుర్గా నగర్, దుర్గా హిల్స్, టీఎన్జీవోస్ కాలనీ, అయ్యప్ప స్వామి ఆలయం, మైలార్దేవ్ పల్లి కల్లు కాంపౌండ్, శాంతినగర్, గణేష్ నగర్ స్వప్న టాకీస్ ప్రాంతం

బండ్లగూడ , పల్లెచెరువు ఫీడర్ నుండి

ఉదయం 11:30 నుండి 11:30 వరకు

వినాయక్ నగర్, అయాషా కాలనీ, అలీ నగర్, అహ్మద్ నగర్, కింగ్స్ అవెన్యూ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.

**నార్సింగి లో...**

నార్సింగి విద్యుత్తు సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మణికంఠ తెలిపారు.

**సెక్షన్ పరిధిలో**

మార్కెట్ యార్డ్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోపీజీ కాలేజ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11:00 గంటల నుంచి 01:00 వరకు ఫెయిర్ ఫీల్డ్ కాలనీ, ఇవీవీ కాలనీ, పయనీర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, వివేకానంద విద్యుత్ ఫీడర్ పరిధి ఉదయం 10:30 గంట నుంచి 11:00 వరకు నార్సింగి, నార్సింగి హిట్స్, క్యూబా కాలనీ క్వాస కాలనీ, వివేకానంద నగర్, కోకాపేట్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో బాబు ఖాన్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం తొమ్మిది గంటల నుండి 9:30 వరకు 250 యాడ్స్, గోల్డెన్ మెయిల్, బాబు ఖాన్ విల్లాస్, గ్రాండ్ ఇన్ఫ్రా టెక్ విల్లాస్, దంతు స్వీట్, అక్షయపాత్ర విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సెరినిటీ అపార్ట్మెంట్, ఉదయ్ నగర్ కాలనీ,రెడ్డి బస్తి, కోకాపేట్ ప్రభుత్వ పాఠశాల ప్రాంతం, డి పి ఆర్ అపార్ట్మెంట్, ఎర్త్ వుడ్ అపార్ట్మెంట్, రాజ పుష్ప, వెస్ట్ ఎవెన్యూ విల్లాస్, ఓపెన్ స్కై విల్లాస్, వెరిటేక్స్, కోకాపేట్ విద్యుత్ లీడర్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 02:00 గంటల నుంచి 05:00 వరకు కోకాపేట్, లాంచ అపార్ట్మెంట్, జశ్విత లగ్జరీ అపార్ట్మెంట్, కోకపేట్ 60 యాడ్స్, 80 యాడ్స్ , రాజీవ్ గృహకల్ప, గ్రీన్ బ్లైజ్ అపార్ట్మెంట్, ఈడెన్ గార్డెన్, పౌలోమని , అల్లోరా నార్త్ స్టార్ విల్లాస్, ఇబ్రహీం భాగ్ విద్యుత్ సబ్స్టేషన్ ఉస్మాన్ సాగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో 10:00 గంటల నుంచి 10:30, 04:00 గంటల నుంచి 04:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయు ప్రాంతాలు రాందేవ్ గూడ, ఇబ్రహీం భాగ్, నార్సింగి రోడ్డు, తారామతి బారదారి ప్రధాన రహదారి, అలిజాపూర్ విద్యుత్ పీటర్ పరిధిలో 10:00 గంటల నుంచి 11:00 వరకు వైయస్సార్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, భాషా కాలనీ, అలిజాపూర్, ఇవివి కాలనీ, ఫెయిర్ ఫీల్డ్ కాలనీ, ఇబ్రహీం బాగ్, మిలిటరీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 గంటల నుంచి 10:00 వరకు రాందేవ్ గూడ విలేజ్, వన్ మోర్ నగర్ కాలనీ, నేక్నాపూర్ విలేజ్, ఫెయిర్ ఫీల్డ్ కాలనీ, పయనీర్ ఎస్టేట్, వెంకటేశ్వర కాలనీ,

**నార్సింగిలో...**

సిబిఐటి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని

శాంతినగర్ విద్యుత్ ఫీడర్ 10:00 గంటల నుండి 10:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయు ప్రాంతాలు శాంతినగర్, సబితా నగర్,ఫ్రంట్ లైన్, సిబిఐటి కాలేజ్, ట్రెజరీ ల్యాండ్,గండిపేట్ విద్యుత్ ఫీడర్ 10:30 గంటల నుండి 11:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయు ప్రాంతాలు గండిపేట్ వాసులందరూ ఎలక్ట్రిసిటీ సిబ్బందికి సహకరించాలన్నారు.

**షాపూర్ లో...**

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. పాలమాకుల పారిశ్రామిక విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10.00 గంటల నుండి 13.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 నుండి 5.00 వరకు పాల్మాకుల ఏజీయల్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ట్రీ కటింగ్ నిర్వహణ కారణంగా కింది ప్రాంతాలలో పాలమాకుల, మదనపల్లి తాండ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఎన్ని అంతరాయానికి సహకరించాలని ఆయా సెక్షన్ల అసిస్టెంట్ ఇంజనీర్లు కోరారు.




## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు

వరంగల్ జూన్ 20, (ప్రభాత ఉదయం బ్యూరో): దేశంలో పుట్టిన యోగా విశ్వ వ్యాప్తం కావడంతో భారతీయులందరికీ గర్వకారణమని , యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని వరంగల్ జిల్లా కోర్టు సూపరింటెండెంట్ ఆకుతోట ఇందిరా, పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు అన్నారు. జూన్ 21 అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున బాలసముద్రంలోని చిల్డ్రన్ పార్కులో యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆకుతోట ఇందిరా, ఈగ వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ యోగా మన ప్రాచీన సంప్రదాయం నుండి వచ్చిన ఒక అమూల్యమైన బహుమతి అని చెప్పవచ్చని , యోగా మనసు, శరీరం, ఆలోచన, క్రియల ఐక్యతను సూచిస్తుందని తెలిపారు. యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదని ఇది మీతో, ప్రపంచంతో, ప్రకృతితో ఏకత్వం అనే భావనను కనుగొనే మార్గంఅని అన్నారు. ప్రతి వ్యక్తిత్వాన్ని, వికాసానికి యోగా ఎంతో గొప్పగా సహాయపడుతుందని, ఏకాగ్రతను, జ్ఞాపకశక్తిని పెంచుతుందని అన్నారు. అదే విధంగా యోగా సాధకులు ధ్యానం చేయడం వలన నిలకడతో ఉండాలని యోగా సాధనతో మనిషి చురుకుగా ఉండడమే కాకుండా మానసిక ప్రశాంతతను , ఉత్సవాన్ని పొందుతారని తెలియజేశారు. ప్రతి మనిషి తన దైనందిన జీవితంలో యోగా చేయడం వల్ల దీర్ఘకాలిక రోగాలైనా బిపి, షుగర్, అల్సర్, అస్తమా వివిధ రకాల నొప్పుల నుండి విముక్తి కలుగుతుందని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ తన ఆరోగ్యం కోసం యోగా చేయడం వల్ల జ్ఞాపక శక్తి పెరగడంతో పాటు మానసిక నరాల సమస్యలు రాకుండా నివారిస్తుందని యోగా ఎంత ఎక్కువగా సాధన చేస్తే మానసిక ప్రశాంతత అంతగా పెరుగుతుందని యోగా ఆసనాల వలన రక్తప్రసరణ మెరుగుపడుతుందని సూచించారు. ప్రతి రోజూ యోగా సాధన చేయడం వలన ఆరోగ్యానికి మంచిదని అన్నారు. ప్రతి వ్యక్తి యోగా పట్ల అవగాహనను పెంపొందించుకొని మానసికంగా, శారీరకంగా ఉన్నతగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో యోగా టీచర్ బత్తుల రాజేందర్, లకావత్ చిరంజీవి, సదానందం, శివ శంకర్, రవీందర్, నవీన్, శోభ, కళావతి , సుమ,భాస్కర్ , సురేష్, శ్రీనివాస్,సాయిలు, వేంకటేశ్వర్లు, సునిత, గణేష్ , మంజుల, విజయ, శ్యామల, రోజా, నయనా తదితరులు యోగా సాధకులు పాల్గొన్నారు.



## కేఎంసీలో మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్ను ప్రారంభించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

వరంగల్ జూన్ 20 (ప్రభాత ఉదయం బ్యూరో): కాంగ్రెస్ పాలనలో వరంగల్ వైద్య హబ్ గా రూపుదిద్దుకుంటోందని, అన్ని రకాల సేవలతో ప్రత్యేకంగా నిలుస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారం కాకతీయ మెడికల్ కళాశాలలో మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్ ను స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూవైద్య విద్యార్థులు పాఠ్యాంశాలకే పరిమితమవకుండా పరిశోధనలపై దృష్టిసారించేందుకు ఈ యూనిట్ దోహదం చేస్తుందని తెలిపారు. యూనిట్ ద్వారా పరిశోధనలు చేపడితే వైద్యశాస్త్ర పురోగతి మరింత సుసాధ్యం అవుతుందని ఎంపీ అన్నారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులకు ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, కెఎంసి ప్రిన్సిపల్ రామ్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**వరంగల్ ఎంపీ కడియం కావ్య**

**పాఠశాలల్లో డ్రాప్ అవుట్లను తగ్గించేందుకు కృషి చేయాలి**

**విద్యార్థుల సంఖ్య పెంచి, పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలి**

**నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలి**

**ప్రైవేటు ఆస్పత్రులపై తనిఖీలు నిర్వహించాలి**

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలీవరీలు ప్రోత్సహించాలి**

**అధికారులు ప్రజలకు నేరుగా అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించాలి**

**ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం నిధులను వినియోగించుకోవాలి**

వరంగల్ జూన్ 20, ( ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరంగల్ జిల్లా 'దిశా' (జిల్లా అభివృద్ధి సహకార , మానిటరింగ్ కమిటీ) సమావేశం మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది .ఈ కార్యక్రమానికి దిశా కో చైర్మన్ డాక్టర్ కడియం కావ్య ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలతోపాటు రాష్ట్ర ప్రభుత్వ పథకాల పురోగతిపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు అందజేయడంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం నిధులను వినియోగించుకోవాలన్నారు. విద్యాశాఖ ద్వారా ప్రభుత్వ బాలికల పాఠశాలలో బాత్ రూమ్ ల నిర్మాణం చేపట్టి, ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు డ్రాప్ అవుట్లను తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచి, పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెరిగేలా ఉపాధ్యాయులు చర్యలు



తీసుకోవాలని అన్నారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని ఎంపీ సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. డాక్టర్ కోర్సు చేసినవారిని ఆసరాగా చేసుకొని కొందరు వైద్య వ్యాపారం చేస్తున్నారని అన్నారు. ఎప్పుడైన వైద్యం వికటించి ఎవరి ప్రాణాలమీదికైనా వస్తే చూసుకుందాంలే అన్నట్లుగా కాకుండా ఎప్పటికప్పుడు ప్రైవేటు ఆస్పత్రులపై తనిఖీలు నిర్వహించాలని వైద్య అధికారులకు ఎంపీ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలీవరీలు ప్రోత్సహించాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. నార్మల్ డెలివరీలు జరిగేలా గర్భిణులకు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ను గ్రామ స్థాయిలోనే నిర్వహించాలన్నారు. ట్రాన్స్ జెండర్ల సమస్యలను పరిష్కరించాలన్నారు. వారి పట్ల ఉన్న వివక్షను పోగొట్టేందుకు, వారు సమాజంలో గౌరవప్రదంగా జీవించేందుకు వారికి సాయం అందించాలన్నారు. గుర్తింపు కార్డులతో పాటు ప్రత్యేక పథకాలను అమలు అయ్యేవిధంగా చూడాలన్నారు. సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించి రైతులను ప్రోత్సహించాలని ఎంపీ సూచించారు. అందుకు అవగాహన కార్యక్రమాలు, శిక్షణా శిబిరాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో వరి సాగుతో పాటు ఇతర ఉత్పత్తులపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అధికారులు ప్రజలకు నేరుగా అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608